# మానవ జీవితం

ఒక రోజు, ప్రొద్దున్నే దేవుడు మొహం కడుక్కొని జవాన్ని పిలిచేడు. రెండు మూడు సార్లు పిలిచినా ఎవ్వరూ జవాబివ్వలేదు. అప్పుడు దేవునికి, డబ్బులేక పోవటంవల్ల ఎస్టాబ్లిష్మెంటు తగ్గించిన సంగతి జ్ఞాపకం వచ్చి, విచారంగా కూర్చున్నాడు. కొంత సేపయింతర్వాత ఒక జవాను ప్రవేశించాడు. అతన్నిచూచి దేవుడిలా ప్రశ్నించాడు—

"మర్త్య లోకం నుంచేనా?"

"చిత్తం"

"ఏమిటి సంగతులు"

"అంతా అనుకూలంగానే వుందండీ! మానవుడు సగం జీవితం నేర్చుకోవటంతోనూ, మిగిలిన సగం తాను నేర్చుకొంది తప్పని తెలుసుకోవటంతోనూ గడుపుతున్నాడు...." అన్నాడు జవాను.

"మంచిది – కనుక ఇప్పట్లో మన కేమీ ఫరవాలేదన్నమాట! ఇంకా కొన్నాళ్ళ వరకూ మన భుక్తికి లోటు లేదన్నమాట!" అని కులికాడు దేవుడు. ●

- గోపీచంద్ -